


# శ్రీ వైష్ణవీ పీఠం

(రిజిష్టర్డ్)

## సరూర్‌నగర్, హైదరాబాద్

ఉత్తర భారతదేశంలో హిమాలయాలలోని జమ్ము కాశ్మీరులోని త్రికుటాచల పర్వతం మీద కొలువైవున్న జ్వాలాముఖి శ్రీ వైష్ణవి మాత దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాదులో, సరూర్‌నగర్ (దిల్‌షుక్‌నగర్, కొత్తపేట దగ్గర)లోని శ్రీ వెంకటేశ్వర కాలనీ, రోడ్ నెం. 3 లో వెలసి శ్రీశ్రీశ్రీ అమ్మ వైష్ణవీ రామకృష్ణగారి సాకార రూపంలో పూజలందుకొంటున్నారు. శ్రీ సరస్వతి, శ్రీలక్ష్మి, శ్రీ కాళికా మాతల త్రిశక్తి రూపమే శ్రీ వైష్ణవి. అట్టి వైష్ణవీమాత కొలువైన శ్రీ వైష్ణవీ పీఠ సందర్శన మన పూర్వ జన్మ సుకృతం. వ్యయ ప్రయాసలతో కూడిన జ్వాలాముఖి వైష్ణవి సందర్శన సుగమం చేయడానికి ఆ మాత మనకందించిన సువర్ణ అవకాశం శ్రీ వైష్ణవీ పీఠ సందర్శనం. భక్తిభావంతో సంపూర్ణ విశ్వాసంతో పీఠం సందర్శించిన వారి కోరికలన్నీ తీర్చే తల్లి శ్రీ వైష్ణవీ మాత. ఆ మాతను ప్రత్యక్షంగా శ్రీ అమ్మ వైష్ణవీ రామకృష్ణ గారి రూపంలో చూడగలము. అలంకార ప్రియయైన ఆ తల్లికి భౌతికంగా మనం సమర్పించ గలిగింది పూలు, పళ్ళు, పాలు, తేనె మొ॥నవి. అమ్మ నీడలో ఉన్నవారికి, మనసా వాచా అమ్మతో అనుసంధానం అయిన వారికి దేని గురించి ఆలోచన ఉండదు, అంతా అమ్మే చూసుకుంటుంది అన్న ప్రగాఢమైన విశ్వాసం. అత్యంత ఆనందదాయకం అమ్మ సందర్శనం. అమ్మ సేవ, పూజలో నిరంతరం పాల్గొన్న వారికి మరి జన్మ ఉండదు. అది అమ్మ అనుగ్రహించే వరం.

'అమ్మవైష్ణవీ రామకృష్ణ' జగన్మాత శ్రీ వైష్ణవీదేవి యొక్క సాక్షాత్కారము పొంది ఆ తల్లి ఇచ్చిన దివ్యశక్తితో 'సర్వేజన సుఖినోభవంతు' అను లక్ష్యముతో తన చెంతకు వచ్చిన వారికి కుల, మత, ధనిక, బీద తారతమ్యములు చూపక నిస్వార్ధముగా వారి కష్టాలను తీర్చుతూ ప్రేమతో తమ ప్రబోధాల ద్వార ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుచున్నారు. ప్రమాదకరమైన మానవ రుగ్మతలను (కాన్సరు, హార్టుఅటాక్, బ్రైన్ హెమరేజ్ వంటి) రూపుమాపిన ఉదంతాలు ఎంతో మంది భక్తుల స్వీయ అనుభవాలు. సంతానం కోరి, వివాహం కోరి వచ్చేవారికి అవి లభించడం సర్వ సామాన్యం. భూత భవిష్యత్తులను ఆలోచించి వర్తమానంలో కలుగు వైద్య, విద్యా, ధన, కుటుంబ సంబంధమైన బాధల నుంచి ఉపశమనం కలిగించడం ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలలో పీఠంలో జరిగే విశేష కార్యక్రమం. దేశ, విదేశముల నుండి అనేక మంది భక్తులు అమ్మ వైష్ణవీ రామకృష్ణను దర్శించి కష్టములు తీర్చు చల్లని తల్లిగా 'అమ్మా' అని పిలుచుచూ ఆరాధించుచున్నారు.

శ్రీ వైష్ణవీ పీఠంలో అన్ని పండుగలు విశేషంగా జరుగుతాయి. లోకకళ్యాణం కొరకు మార్చి 2వ తేదిన శ్రీశ్రీశ్రీ అమ్మ వైష్ణవీ రామకృష్ణ లోక కళ్యాణం జరుగుతుంది. సర్వజనుల సుఖ సంతోషాల కోసం మే నెల రెండవ ఆదివారం శ్రీ వైష్ణవీ యాగం జరుగుతుంది. అమ్మ జన్మదినమును పునస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26వ తేదిన జనజీవనాన్ని చైతన్యవంతం చేయడానికి చైతన్య స్ఫూర్తి ప్రదాత అయిన అమ్మ ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవీ చైతన్య మహోత్సవం నిర్వహించబడుతుంది. దేవీ నవరాత్రులు, వసంత నవరాత్రులలో అమ్మ వారికి తొమ్మిది అవతారాలతో వైభవంగా పూజలు జరుగుతాయి. ఆ సమయంలో అమ్మ ఆధ్వర్యంలో వైష్ణవీ దీక్షలు, జ్ఞాన దీక్షలు జరుగుతాయి. ఆధ్యాత్మిక మార్గంలో సుగమప్రయాణానికి కరదీపికల వంటివి ఆ దీక్షలు. ఆ దీక్షలలో పాల్గొనే వారి జీవితాలు ధన్యత పొందడమే గాక ఆ దీక్షా ఫలాన్ని లోకకళ్యాణం కోసం అమ్మకు సమర్పించడం విశేషం.

అమ్మ ఆధ్వర్యంలో 'శ్రీ పంచమి' రోజు, నవరాత్రులలో సరస్వతి అవతారం రోజున పీఠంలో జరిగే శ్రీ సరస్వతి పూజ మరొక చెప్పుకోదగ్గ విశేషం. ఆ రోజు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు అనేక మంది అమ్మ దర్శనానికి వస్తారు. శ్రీ సరస్వతి రూపమైన అమ్మ వైష్ణవీ రామకృష్ణ గారు చిరంజీవులను ఆశీర్వదించి, వారి నాలుకల మీద బీజాక్షరాలు రాయడం, ఆ కారణంగా ఆ చిన్నారుల విద్యాభ్యాసంలో మంచి ఫలితాలను పొందడం గమనించతగ్గ విశేషం. శ్రీ వైష్ణవీ పీఠంలోనే కాకుండా వివిధ పట్టణాలలోని పాఠశాలలలో ఆయా యాజమాన్య అభ్యర్థన మేరకు సరస్వతి పూజలు జరిపించడం అమ్మ కృపకు నిదర్శనం.

ప్రతి నిత్యం ఉదయం 7.00 గం॥ల నుంచి అమ్మ వారికి అభిషేకం, పూజాకార్యక్రమాలు జరుగుతాయి. పూజానంతరం అమ్మ చేతి మీదుగా ఇచ్చే తీర్థం సర్వరోగ నివారిణి. ఆ తీర్థంతో అనంతమైన శక్తిని పొందుతారు. దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనగల్గడం ఆ తీర్థ విశేషమే. ప్రతి పౌర్ణమికి శ్రీ అమ్మ వైష్ణవీ రామకృష్ణ గారు పూర్ణచంద్రుని కిరణాలలోని శక్తిని పాలలో నిక్షిప్తం చేసి షుగర్‌వ్యాధి పీడితులకు తీర్థంగా ప్రసాదించడం శ్రీ వైష్ణవీ పీఠంలో మాత్రమే జరిగే అద్భుత విశేషం. అనేకానేక షుగర్ వ్యాధి పీడితులు ఆ తీర్థం సేవించి స్వస్థత పొందుతున్నారంటే అమ్మ శక్తికి ఇంక ఏమి నిదర్శనం కావాలి ?

శ్రీ వైష్ణవీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అమ్మ వైష్ణవీ రామకృష్ణ గారి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడమైనది. అన్నార్తులకు అన్నదానం. బీదవారికి వస్త్రదానం, ప్రకృతి వైపరీత్యాల వల్ల సర్వం కోల్పోయిన వారికి అన్ని విధాల చేయూత నివ్వడం, బీద విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు పంచడం, బాగా చదువుకునే పేద విద్యార్థులకు స్కూలు ఫీజులు, పరీక్ష ఫీజులు చెల్లించడం, ఏ ఆధారం లేని పేద వృద్ధులకు కావలసిన సహాయం అందించడం, ఆర్థిక స్తోమతలేని కుటుంబాలలో ఉపనయనం, వివాహాల వంటి శుభకార్యములను పీఠంలో జరిపించడం వంటి అనేకానేక సేవాకార్యక్రమాలు జరుపుతున్నారు. ఏ విధమైన అపాత్రదానం చేయకుండ, అవసరమైన వారిని గుర్తించి (దీనికి అమ్మసేన ఎంతో శ్రమతో ముందుగా వారి గురించి తెల్సుకుంటారు) వారికి మాత్రమే వారి వారి అవసరాల కనుగుణంగా ఆదుకొనెడి మహత్తర కార్యక్రమమే అమ్మ తలపెట్టిన ఈ వైష్ణవీ సంక్షేమ సేవా కార్యక్రమం. అటువంటి సేవలో మీరందరు పాల్గొని **మీవంతు సహాయం, శ్రమ, ధన, వస్తు రూపంలో అందించి అమ్మ కృపకు పాత్రులు కాగలరు.**

భవిష్యత్తులో ప్రశాంతమైన వాతావరణంలో అమ్మ సమక్షంలో పూజా కార్యక్రమములు జరుపుకొనుటకు, అక్కడే నివాస ముండడానికి కావలసిన ఆశ్రమ నిర్మాణానికి హైదరాబాదు దగ్గర ఇబ్రహీంపట్నం వద్ద స్థల సేకరణ ప్రయత్నం అమ్మ కృపవల్ల సఫలీకృతం అయింది. **ఆశ్రమ నిర్మాణానికి కావలసిన ధన సమీకరణలో తమవంతు సహాయం అందించి శ్రీ వైష్ణవీ అనుగ్రహం పొందగలరు.**

శ్రీ వైష్ణవీ పీఠ విశేషాలతో "వైష్ణవీ ఆనంద రసైక సిద్ధి" అనే ద్వైమాస పత్రిక వెలువడుతుంది. పత్రిక వెల రూ. 10/-, సంవత్సర చందా రూ॥ 60/-, చందాదారులకు పత్రిక పోస్టు ద్వారా పంపబడును.

*జై జగజ్జనని, జగన్మాత అమ్మ వైష్ణవీ రామకృష్ణ నమోనమః*
*సర్వచైతన్య రూపాంశాయ వందే వైష్ణవీ ప్రణమామ్యహం*
*ఓం నమో భగవతే రామకృష్ణాయ నమః*
*సకల సన్మంగళాని భవంతు*
*సర్వేజన సుఖినో భవంతు*
*ఓం శాంతి శాంతి శాంతిః*

**చిరునామా :-**
**శ్రీ వైష్ణవీ పీఠం**
Regn. No. 1663/2006
Road No. 3, Sri Venkateswara Colony,
Saroornagar, Hyderabad -500 035.
Ph : 040-24140798, Email : vaishnavipeetham@gmail.com,
www.vaishnavipeetham.in

చెక్కు మరియు DD లను
శ్రీ వైష్ణవీ పీఠం, హైదరాబాదు
పేరున పంపగలరు.